# రాజసూయం

వాన కురిసి, యింకా బాగా తెరిపికాలేదు... సన్న తుంపురు పడుతూనే ఉన్నది ఈదురు ముసిరి...ఎడాపెడా వెలిగే దీపాలు...మసకబారినవేమో, కదిలితే నీడబారుతూన్నది.

కారు, కదలికలోనే ఘూకుడు చూపించింది. పదిబారలైనా సాగలేదు-పదునెక్కిన తారురోడ్. .నీళ్ళు నిలిచిన గతుకులు...చీకట్లు-పారజూడకుండా దాటిపోయి, కాలుజారి అడ్డంగా పడిపోయినాడు - ఎవడో - కాళ్ళమీదకు ఎడమ వైపు చక్రాలు పోయినవి...

అక్కడికి-నలుగురూ పోగయినారు.

ఎవరో పాపం.

ఎవరైతేనేం.

కారుల్లో ఎక్కేవాళ్ళకు కళ్ళు ఉండవూ?

ఇదివరకు ఎన్నైనాయో?—కండకావరం కాకపోతే-

అనవసర ప్రసంగాలు, అంతకన్న...ఆపదవచ్చిన వేళల అయినా లోకం...ఎందుకు అక్కరకువస్తుంది.

పడిపోయినవాడు...తెప్పరిలుతున్నాడు. బాధ తెలుస్తూంది. ఎవరవని అడిగితే...ఏమని చెప్పగలడు—

ఆ యిద్దరూ ... జనాన్ని సద్దుకుంటూ ముందుకు వచ్చారు. అత్తరువాసనా - ఆ హాసనా - అక్కసంతా

ఘుమాయిస్తూన్నవి. ఆమె చొరవగా ముందుకు వెళ్ళింది. ఆతడు తూలుకుంటూ అడుగు వేసిన చోటనే వేస్తున్నాడు. అవతలగా...చేత డైరీ...వేలు నుడిచి పాయదీసి పట్టుకుని ...ఏం వ్రాసుకునేందుకైనా తయారుగా కాన్‌స్టేబుల్-

వాళ్ళిద్దరినీ చూసి...ఘాయూకుజంకి...చోద్యంచూడ పోగైన జనమంతా సైగలతో చూపులతో ప్రశ్నలూ - జవాబులు సగెపుచ్చుకున్నారు

ఆ కారులో వాళ్ళు వీళ్ళే కాదూ?-అవును.

ఇంతకుముందు ఆ బారులోనుంచి...మరి. .ఆహా! ఇవాళేం?——రోజూ ఇదేపని ఒళ్ళు తెలియకుండా ఒకరి మీద ఒకరు పడుతూ——

ఇదా వరుస?——కాకపోతే ఇంశకన్న ఏం వరుస? కనబడటం లేదూ?—— రాటుదేరినరఖం...వాడెవరో తేభ్యం ...పిండేస్తూంది.

కండకావరం...మనకెందుకు ఎవరేలా...

అవును——

ఆమె ముందుకువంగి పరకాయించి చూసింది. అలా పడిఉన్న అబిసి...అ...లా.. ఒత్తిగిలి...సొమ్మసిలి...,కళ్ళు మూసుకున్నాడు.

ఆరెకుడు...అంతో యింతోగానో...ఆమె చెప్పినది నచ్చి అక్కడ మూగినవారందరినీ...ఇక కాలు సాగనీయమని...అక్కడనుంచి తప్పుకున్నాడు...పుస్తకం మూసేసి జేబులో పెట్టుకుంటూ——

ముందుకు కొంచెం జరగబోయి ..ఆమె గద్దించేసరికి

...పిల్లిలాగా—ఆతడు...అలా పడిపోయిన ఆతడిని తన చేతుల్లోకి అలాగ్గా తీసుకుని...పసిపాపనులాగా భద్రంగా కారులో వెనుక పడుండబెట్టినాడు—

ఇంకా...ఎవరిత్రోవను వారు పోకుండా...ఇందాకటి వారందరూ...ఆ చాటునా మాటునా...మళ్ళా మాట రాకుండా...నిలిచి ఏం జరుగుతుందో అని కనిపెట్టే ఉన్నారు...అతడు మోరాయించడం...ఆమె నోరుచేసుకు గదమాయించి...

పాపపు మాటలనుకున్నాం-చూడు...ఆ యిల్లాలు—ఇల్లాలు కాకపోతే మాత్రం...మనిషి కాదూ ?

మరి, వాడూ ఓ మనిషేనా ?— ఆడదానిపాటి చేయలేడూ...తాను చేసిందేగా...య్యా నిర్వాహకం.

ఏంచూసి వలచింది...ఏమోలే, అదంతా మన కెందుకు ?—కులం చెడితేనేం...గుణం మిగలడం సరి—

మరీ ముసురై...దీపాలు చప్పున ఒక్కసారిగా కొండెక్కి ఊరుకున్నాయి. లైట్‌హౌస్ మాత్రం వెలుగు ...అందని ఎత్తునుంచి...అవతల దూరాలకు అర-మామగా త్రిప్పుతూన్నది. రోడ్డుమీద పిట్టఅయినా ఆడటంలేదు.

సమయానికి, యింజన్ జమ్ముకున్నది. ఎంతనొక్కినా త్రిప్పినా ..గూడు పట్టుకుపోతూన్నది కాని, దానికి జవ పుట్టటం లేదు...

దమ్ముకట్టింది— నెట్టేందుకు ఆమెకూడా ఓచేయి వేస్తే బాగుండిపోను...కాని అడిగేందుకు దమ్ము చాలడంలేదు:

ఆ బిచ్చగాడు ఎవరో...

ఎవరాతడు.. ఎవరో...మన హాయాంకు పూర్వ పరిచయంతో...చిత్తయిపోయి చివరకు యీ స్థితికివచ్చిన శాపతా?-

అయితేమాత్రం..అపరంపరాలో చిదికిపోయిన ఘటాలన్నిటికీ...చికిత్సచేస్తూకూర్చుండటానికి...తానేం త్రాడు కట్టిన మగడా...

వాడే ధన్యుడు - విడిచిందో...బ్రదికాడో-చేసుకుని చేతగాక దేశంమీద వదిలాడు...ఏరుచుకు తింటూన్నది... విడిచిపెడితే...

అది నాకు చేతకాదని తెలుసు ... అందుకే యిన్ని ఆటలు——

కారులో మొదటనే ఆమె ఎక్కి కూర్చున్నది: ఎక్కడనో పుట్టి ఏమూలకో మాయమయే వెలుగు, ఆమె పరాకున తల కదిలించినపుడల్లా చెవుల రవలకు ఒరసి... జిల్లున తళుకు కొడుతూన్నది: కారు సాగించడానికి తంటాలుపడుతూ...చుట్టి ప్రదక్షిణంగా పరిశీలించబోతూన్నప్పుడల్లా ఆ మెరుపు ఆతని చూపుకు తగిలి...బెడిసిపోతూన్నది...

కంగారు అంతా అయినతరువాత, కారు కదిలింది: కదిలిక ఎక్కువ తగలకుండా నిదానంగా నడుపుతున్నాడు ...వెనుకనుంచి శ్రుతిగా కమ్ముకున్న మూలుగు...ఆతని మనసులో అనేకరకాల ప్రశ్నలకు, చిలవలూ పలవలనూ... ఆమె వైఖరిలో అమిత నిర్లక్ష్యాన్ని...పెంచుతూంది.

[illegible] గోడ్డుమొలి [illegible] గుమ్మంముందు నిల

కడకు మసులుతూండేలోగానే, ఆమెదిగి, తలుపుతాళం తీసి లోపలికి వెళ్ళిపోయింది! ఆతడు, చక్రంమీదకు ఓ చేయిజాపి...మోపిన మరోచేయి సిగరెట్‌కు ఆసరాయిస్తూ...పొగలు గ్రక్కుతున్నాడు:

లోపల వెలుతురు అయింది: వెలుగును పాయదీసుకుంటూ ఆమె, తిరిగివచ్చి...చేరువలో మెట్లమీద నిలుచున్నది:

చూపులకు అందనీక...చూపులను తప్పించుకున్నా ...బానిస పడిపోయిన ఆతనిమనసు...ఆమె అక్కడ నిలుచుని, అనుకున్న ఆజ్ఞను ... తలనుదాల్చి పాలించింది: ఆతడు చురుకుగా...పొదుపుగా...అతన్ని...లోపలికి ...ఆమెకు వచ్చినచోట..,.అలాగా ... ఉంచాడుని ... తెచ్చి ఆ నిమిషాన...అందరికీ పూనం : అంతలో ఆతని మూలుగు...దాన్ని తరచింది వివరించింది: ఆతడు ఓర్వలేక ...అక్కడ నిలుచోలేకపోయినాడు: మూలుగు, వెక్కిరింతగా...వెనుకబడి తరిమింది:

ఆ...ను, ఆమె...మిగిలాను:

అదే, ఆమెకు చాలా...ఇరకాటం అనిపిస్తోంది:

అతను మూలుగు నిలిపి ... ఆమె చూపును తనకు మళ్ళించుకున్నాడు: ఆమె వశం తప్పిపోతూ ... ఆ స్త్రీకుడు అడ్డుపడకముందు...అగ్నికుండం వేపు దూసుకునే పన్నగి ...అంతకు మిన్నగా ఘుటుకుతూన్నది!...

ఎవరు ముందు మాట్లాడేది?——ఏమని

మాట్లాడకపోతే నే...

కథా నిలయం 3675

లేకపోతే...మౌనం భరించడం...మరీ కష్టం.

తాను పలుకరించడం...ఏ మొగంపెట్టుకుని? :.. అతనికి అంత అపకారంచేసినతరువాత...అతని...బంగారం పండాలిసిన జీవితం...

పాడుచేసిందా...నిజంగా ఆలోచిస్తే...

అప్పుడు ఆలోచన...ఆతడు అంతకన్నా ... అలా తాను ... అన్నవేళా అంటి పట్టుకునిఉంటే ... బాగుపడలేడేమోననే ఆదుర్దాయేగాని . . . అంతకు మించిన . . . అన్నెమూ పున్నెమూ అలవరచుకోనగలిగిందా?

ఎవరిది దోషం...

అప్పట్లో...తనకు...ఎవరితోనూ ఊరువిడిచి ఉడాయించవలసిన అగత్యం ఎంతమాత్రమున్నూ లేదు:

మగడు ... తగనివాడు కావడం...తనచేత ... తనకొరకు...తనకై...తల్లిదండ్రులు...వారి...వా...రి తలిదండ్రుల తరాల నోములకు ఓచని...తపస్సులే...బుస్ మనగా...

అనగా...ఏం...ఒళ్లు విరుచునేందుకు యింట మనసొగ్గనిదని ... పోక్కిళ్లు పోబోతుందని .., నోరూరించుకునే ఊరి మగరాయులకు...తనకూ ... ఏమిపని?...ఎవరో ఒకరికి చిక్కక మిగిలితే...తనమనసే తనకు దక్కదనుకుని...గునిసే...కొత్తకోడలా?...

ఆసూ పాను ... అలవోకగా ... అలవాటుకు తల చూపకుండా...అయినా ... అరాగి...అన్నినాళ్ళకు...ఆఫ

జాడలకు బిడియపడే...ఆ పడుచువాని సిగ్గుపాటున...అల నాటి సంజెవాటున...ఆకలివిచ్చి...రెపరెపమన్న వేళ...

కోరికగా...నేర్చుకున్నది ... తీరికకు ఆతనైనాడు. ఆతను, ఎందుకు ఇలా అయినాడు?

మొదట తాను కోరిచేసిన ఉపకారం చివరికి అతనికి అపకారం ఎందుచేత అయింది?

అందుకు ఏమిటి కారణం?

ఏరి కోరి వలచింది...ఏమీ తెలియని అర్భకునిచేత వలపించ నేర్పింది...తాను:

ఔనా...అతనికోసమే...అంతవరకూ అవసరంలేని ...త్యాగం...నిజంగా తన తలకు మించినపని...చేసింది: అతనిని తన వెంట లేవదీసుకుని...ఇంటిని విడిచివచ్చింది.

వేళాపాళా తెలుసుకో నక్కరలేకుండా యుగం అంత బ్రతుకు బీరుపోకుండా ... నిమిషంలో గడపటం ...ఎలాగో...గురువై తెలిపింది...తాను అతనికి బరువు తోచకముందే...సన్న తెలిసి ... కన్నుమలగిపోయింది ..

అతనికి అంతు తెలియని...దూరంలో...కటిక చీకటి కమ్మించుకుని ... హుఁ...అతను ఎంతవాడో కావడానికి ...తాను ఏమైతేనేం?

కాని...అనుకున్నది...ఏదీ కాలేదు.

మొదటి మోసం...తనమనసే-

నిన్ను మరచిపోతాడు...నీవు కనపడకపోతే కన పడదని...ఏమో వెతుక్కుంటూ...ఎక్కడికో ... ఎక్క డికో...ఎక్కపోతాడు ... [illegible]

నీవు సంకెల వెందుకౌతావు?...ఇక...అయినది చాలు... తప్పుకో అని దద్దరించినది ... తా నందుకు సరి అని తల ఊచింది...కాని...

ఆమీదటిమోసం...తనకు తానే....

తాను....ఎందుకు మరచిపోలేదు? పోలేకపోతే నేం?....అతను లేక బ్రతుకలేని అలసురాలా? అదివరకున్న బ్రతుకు....అదేకదా?....కాని....

అతన్ని మరువలేకపోయింది....అతనులేక ఉండలేనని తెలుసుకుని....మోసగించిన మనసును, తననూ మోసగించుకునేందుకు....ఎదురాటగా....అతన్ని పోగొట్టుకొన్న ఆరాటము ఒరపిడికి....మరొక అతడెవరైనా....

ఎవరైనా....ఎందరైపోయినా .... ఆ ఉమ్మరంలో తనలోతాను దాక్కునేందుకే....

మరి....ఆతను? .... ఎందు కలా అయిపోవాలి? .... తానుచేసినచేత వృథా? తనకు చేతకాలేదా? ఆతను— ఎవరో అయి.... ఏఎత్తునో నిలువకుండా....అతనే అయి... తనకుదక్కిన అతని నీడగా—ఎందు కీనాడూ మిగలాలి? తనకోసమేనా?....

ఆ ఊహకు ఎక్కి దక్కి అయిన జాలితో....అతని వంక చూసింది...అందుకోసమే ఊపిరి చివర నిలచిఉన్న ఆతనిచూపులు...ఆశగా దీనంగా...హాయిగా...

అంతలోనే...తుపాను చెలరేగింది ... తన పరాజయాన్ని అంగీకరించలేకపోయింది ... దిద్దినా...తీరని ఆతని పసితనాన్ని సహించలేకపోయింది ... చూపుల్లో

వెన్నెల చలువలు యిగిరి...నిప్పులు కళపెళలాడినవి... ముఖము త్రిప్పేసింది...

అవతల గుమ్మందగ్గర ... అంతసేపునుంచి...ఆమె కోసం కనిపెట్టుకుని.. అతడు...తిరిగి తనకే దక్కే దేవికి మనసుతో సాగిలపడి...మమతతో 'పాపం అతను ఏలా ఉన్నాడు'...అని ధైర్యంగా అడిగాడు: ఆమె విషంగా —'పాపమే...ఆతనిలా ఉండటం: ఇక్కడ ఉండటం— లేని సత్తువచ్చిన తరువాత—పడినపాటుకు ఏదో యింత యిచ్చి—పంపివేయునును — మన నౌకరును ... ఆతను ఎవడో—పాపం...' అని అతడిని ఆశలునిండే చిరునవ్వు మురిపించి—దొరసానిలాగా—లోపలికి వెళ్ళిపోయింది